# అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరపత్రం ప్రతినిధి కరీంనగర్

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా 1వ డివిజన్ అరెపల్లిలో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.27 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ , సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ పనుల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి, డ్రైనేజీ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

అనంతరం 26వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి చేపట్టనున్న పూడికతీత పనులను ప్రారంభించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి



ఆటంకం కలగకుండా పూడికతీత పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

నగర అభివృద్ధే లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం పనిచేస్తోందని మేయర్



పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ , 26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ , కార్పొరేటర్ బండారి వేణు , కో-ఆప్షన్ సభ్యులు చిగిరి వెంకటమ్మ , సరిల్ల ప్రసాద్ , కొంపల్లి రమణ్ , మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

# రైతులకు కీలక ప్రకటన.. జమ్మికుంట పత్తి మార్కెట్‌కు వరుసగా మూడు రోజులు సెలవులు


కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూన్ 12:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలోని పత్తి మార్కెట్ యార్డుకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం తెలిపారు.

ప్రకటన ప్రకారం, జూన్ 13 (శనివారం) వారాంతపు సెలవు, జూన్ 14 (ఆదివారం) సాధారణ సెలవు, జూన్ 15 (సోమవారం) అమావాస్య సందర్భంగా మార్కెట్ యార్డు మూసివేయబడనుంది. ఈ నేపథ్యంలో జూన్ 13 నుండి జూన్ 15 వరకు మొత్తం మూడు రోజుల పాటు పత్తి మార్కెట్ యార్డు బంద్ ఉండనుంది.

అనంతరం జూన్ 16 (మంగళవారం) నుంచి మార్కెట్ యార్డు యథావిధిగా పునఃప్రారంభమవుతుందని చైర్‌పర్సన్ తెలిపారు.

ఈ సందర్భంగా రైతు సోదరులు సెలవు రోజులలో తమ వ్యవసాయ ఉత్పత్తులు, ముఖ్యంగా పత్తి


వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము - జమ్మికుంట
తేది:12.06.2026.
పత్రిక - ప్రచురణార్థం
తేది: 13.06.2026 శనివారము "వారాంతపు మార్కెట్ యార్డు కు సెలవు"
తేది: 14.06.2026 ఆదివారము "సాధారణ సెలవు"
తేది: 15.06.2026 సోమవారము "అమావాస్య సందర్భముగా సెలవు"
చైర్ పర్సన్
వ్యవసాయ మార్కెట్ కమిటీ,
జమ్మికుంట.

సరుకులను మార్కెట్ యార్డుకు తీసుకురాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ తిరిగి ప్రారంభమయ్యే తేదీని దృష్టిలో ఉంచుకుని రైతులు తమ సరుకుల రవాణా, విక్రయ ప్రణాళికలను రూపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# జమ్మికుంటలో గులాబీ శ్రేణుల మహాగర్జన.. జనసంద్రంగా మారిన బి ఆర్ ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన సభ

- కాంగ్రెస్ వైఫల్యాలపై విరుచుకుపడ్డ కౌశిక్ రెడ్డి -- కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు భరోసా అని ధీమా

కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూన్ 12:

హుజూరాబాద్ నియోజకవర్గ రాజకీయాల్లో మరోసారి గులాబీ శక్తిని చాటిచెప్పేలా జమ్మికుంట పట్టణంలోని ఎంఫీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్ ) సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఎస్ ఐ ఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోగా, గులాబీ జెండాలు రెపరెపలాడుతూ సభా ప్రాంగణం మొత్తం గులాబీమయంగా మారింది.

హుజూరాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, రైతులు, అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభ ప్రారంభానికి ముందే నినాదాలతో ప్రాంగణం మారుమోగిపోయింది. “జై తెలంగాణ”, “జై కేసీఆర్”, “బీఆర్ఎస్ జిందాబాద్” నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాకేష్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరై పార్టీ భవిష్యత్ కార్యాచరణపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

సభలో మాట్లాడిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు ప్రతి దశలోనూ కేసీఆర్ నాయకత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

“రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వెనక్కి వెళ్లింది”

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక భరోసా, ఉద్యోగాల భర్తీ వంటి ప్రధాన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని



విమర్శించారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, పంచాయతీలు నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నాయని, మున్సిపాలిటీల పరిస్థితి కూడా దారుణంగా మారిందని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా గాడితప్పిందని, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.

“తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ పాలనే మోడల్”

దేశంలోనే తెలంగాణను అభివృద్ధి రాష్ట్రంగా నిలబెట్టిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడిన కౌశిక్ రెడ్డి, సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి అనేక పథకాల ద్వారా తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారని చెప్పారు.

సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేసిన పాలన బీఆర్ఎస్ పాలన మాత్రమేనని అన్నారు. ప్రస్తుతం ప్రజలు ఆ పాలనను గుర్తు చేసుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు.

రైతుల సమస్యలపై ఆందోళన

హుజూరాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీడ్ వరి రైతులు, సాధారణ వరి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు.

మక్కల కొనుగోలు ప్రక్రియలో జాప్యం, యూరియా కొరత, సాగునీటి సమస్యలు, విద్యుత్ అంతరాయాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన దళితబంధు పథకం ద్వారా వేలాది కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యాయని గుర్తు చేసిన కౌశిక్ రెడ్డి, పెండింగ్‌లో ఉన్న దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పథకాల అమలును నిలిపివేయడం ద్వారా పేదల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లిందని విమర్శించారు.

డంపింగ్ యార్డ్ అంశంపై ప్రజలకు సమాధానం చెప్పాలి

హుజూరాబాద్ డంపింగ్ యార్డ్ అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ప్రశ్నించడంలో బీఆర్ఎస్ ఎప్పుడూ వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు.

కార్యకర్తలే పార్టీకి వెన్నెముక

పార్టీ కష్టకాలంలోనూ అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కౌశిక్ రెడ్డి తెలిపారు. కార్యకర్తల త్యాగాలు, కృషి వల్లే పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ విస్తరణలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలి

రానున్న రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కేవలం పార్టీ కార్యక్రమంగా కాకుండా ఉద్యమంలా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బూత్ స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టి బీఆర్ఎస్ బలాన్ని మరింత పెంచాలని సూచించారు.

ఎస్ ఐ ఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై కూడా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

“మళ్లీ గులాబీ ప్రభుత్వమే”

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందని కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ నాయకత్వమే ప్రత్యామ్నాయమని అన్నారు.

సభ ముగింపులో నాయకులు, కార్యకర్తలు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంకల్పం వ్యక్తం చేయగా, భారీ జనసమీకరణతో జరిగిన ఈ సమావేశం హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# ఈనెల 19 వ తేదీన ఉదయం 10 గంటలకు కే వి కే లో రైతులతో న్యాచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయాన్ని గురించి కార్యశాల కార్యక్రమం

- మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూన్ 12

మెదక్ జిల్లా కౌటిపల్లి మండలంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 19వ తారీకు ఉదయం 10 గంటలకు కెవికెలో రైతులతో నాచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయాన్ని గురించి కార్యశాల నిర్వహించడం కోసం బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారి అధ్యక్షతన ఏర్పాట్లు పర్యవేక్షించడం జరిగింది. ఈనెల 19 తారీఖున 10 గంటలకు ఈ యొక్క సమావేశం నిర్వహిస్తున్నాము. ఈ యొక్క ప్రకృతి వ్యవసాయం కార్యశాలకు ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజి రెడ్డి రావడం జరుగుతుంది. అందుకని శుక్రవారం నాడు




సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసని సురేష్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ బీజేపీ నాయకులు నర్సారెడ్డి కెవికె ప్రిన్సిపల్ నల్కార్ రవికుమార్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పథకం పైన ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం.

- వెల్దుర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య
- మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు మంచి బియ్యం శుభ్రమైన నీటితో కూరగాయలను ఉప్పు వేసి కడగాలి
- వంట చేసేటప్పుడు హెడ్ క్యాప్ గ్లోవ్స్ మాస్క్ అప్రాన్ ధరించాలి

కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జూన్ 12



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి మండలంలో గల ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుంచి పాఠశాలలు ప్రారంభించడం జరుగుతున్నందున, మధ్యాహ్నం భోజనము వంట చేసే వారికి వారు వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ,బియ్యం మంచి నీరు తో కడగాలని కూరగాయలు ఉప్పు నీటి తో కడగాలి, పరిశుభ్రమైన పరిసరాలలో వండాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య తెలియజేశారు.వంట చేసేటప్పుడు హెడ్ క్యాప్, గ్లౌస్, మాస్క్, అప్రన్ ధరించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూర్ ప్రధానోపాధ్యాయులు యన్. సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమం యందు మండలం లోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంట కార్మికులు పాల్గొన్నారు.

# వర్షాకాల పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

- సానిటేషన్ సిబ్బందిని అభినందించిన ఈవో

కరపత్రం ప్రతినిధి వేములవాడ

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఔట్‌సోర్సింగ్ సానిటేషన్ సిబ్బందితో గురువారం ఆలయ ఈవో ఎల్. రమాదేవి సమావేశమై వారి సేవలను అభినందించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణం, వసతి గృహాలు, పార్కింగ్ ప్రాంతాల్లో



ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీరు నిల్వ కాకుండా చూడడంతో పాటు దోమలు, క్రిమికీటకాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, ఐడీ కార్డులు ధరించి డ్రెస్ కోడ్ పాటించాలని పేర్కొన్నారు. ప్రతి నెల నాలుగు ఆఫ్‌లు మంజూరు చేస్తున్నట్లు ఈవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఈవో భాస్కర్ శర్మ, ఏఈఓ అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పూజిత, ఆలయ ఉద్యోగులు, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించిన ప్రభుత్వ విప్ అది, ప్రముఖులు

కరపత్రం ప్రతినిధి వేములవాడ

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్, మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు



వేదాశీర్వచనం అందించగా, ఆలయ డిఇఓ భాస్కర్ శర్మ స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగురి నరేందర్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

